స భూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాఙ్గులమ్॥

శ్లో॥ ఆగచ్ఛానంత దేవేశ తేజోరాశే జగత్పతే।
ఇమాంమయాకృతాంపూజాం గృహాణ సురసత్తమ॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
– ఆవాహనం సమర్పయామి.

ఆసనమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవుని వద్ద పూవుగాని అక్షతలు గాని ఉంచవలెను)

ఋక్: ఓం పురుష ఏవేదగ్ం సర్వమ్ య ద్భూతం యచ్చ భవ్యమ్।
ఉతామృతత్వ స్యేశానః య దన్నే నాతిరోహతి॥

శ్లో॥ అనంతాయనమస్తుభ్యం సహస్రశిరసేనమః।
రత్న సింహాసనంచారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః – ఆసనం సమర్పయామి.

నవరత్న ఖచిత హేమ సింహాసనార్థం అక్షతాన్ / పుష్పాణ్ సమర్పయామి.

తోరస్థాపనం:

శ్లో॥ తస్యాగ్రతో దృఢం సూత్రం కుంకుమాక్తం సుదోరకం।
చతుర్దశ గ్రంథి సంయుక్తం ముపకల్ప్య ప్రపూజయేత్॥
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః - దోరస్థాపనం కరిష్యే

పాద్యమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో నీటిని చల్లవలెను)

ఋక్: ఏతావా నస్య మహిమాః అతో జ్యాయాగ్ శ్చ పురుషః।
పాదో౽స్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి॥
శ్లో॥ సర్వాత్మన్ సర్వలోకేశ సర్వవ్యాపిన్ సనాతన।
పాద్యంగృహాణభగవాన్ దివ్యరూప నమోస్తుతే॥
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః - పాద్యం సమర్పయామి.

అర్ఘ్యమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో నీటిని చల్లవలెను)

ఋక్: త్రిపా దూర్ధ్వ ఉదై త్పురుషః పాదో౽స్యేహాభవాత్పునః।
తతో విష్వ జ్వ్యక్రామత్ సాశనానశనే అభి॥
శ్లో॥ అనంతగుణరత్నాయ విశ్వరూపధరాయచ।
అర్ఘ్యందదామితేదేవ నాగాధ్వజపతయేనమః॥
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః - అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో నీటిని చల్లవలెను)

ఋక్: తస్మాద్విరాడజాయత విరాజో ఆదిపూరుషః।
స జాతో౽అత్యరిచ్యత పశ్చాద్భూమి మథో పురః

శ్లో॥ దామోదర నమస్తేస్తు నరకార్ణవతారక।
గృహాణాచమనం దేవ మయాదత్తంహి కేశవ॥
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
– ఆచమనీయం సమర్పయామి.

మధుపర్కమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుగాని అక్షతలు గాని ఉంచవలెను)

శ్లో॥ అనంతానంతదేవేశ హ్యనంతఫలదాయక।
దధిమధ్వాజ్యసమ్మిశ్రం మధుపర్కం దదామిత।
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
– మధుపర్కం సమర్పయామి.
(మధుపర్కార్థం అక్షతాన్ / పుష్పాణ్ సమర్పయామి)

ఔపచారికస్నానం:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో నీటిని చల్లవలెను)

ఋక్: యత్పురుషేణ హవిషా దేవా యజ్ఞ మతన్వత।
వసన్తో అస్యాఽసీ దాజ్యమ్ గ్రీష్మ ఇధ్మః శ్శరద్ధవిః॥
శ్లో: తీర్థోదకైః కాంచనకుంభసంస్థై స్సువాసితైర్దేవ కృపారసార్ద్రైః ,
మయార్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జనిష్ఠూత నదీప్రవాహ.
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
– ఔపచారికస్నానం సమర్పయామి.

నారికేళఫలోదక స్నానమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో కొబ్బరి నీటిని చల్లవలెను)

ఋక్: యాః ఫలినీర్యా ఉ అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః

బృహస్పతి ప్రసూతాస్తానో ముంచంత్వగ్ం హ సః

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః

– నారికేళఫలోదక స్నానం సమర్పయామి.

పంచామృతస్నానమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పంచామృతములను (ఆవు పాలు, ఆవునెయ్యి, ఆవుపెరుగు, తేనె, పంచదార ల మిశ్రమము) పూవుతో చల్లవలెను)

శ్లో॥ అనంతగుణగంభీర విశ్వరూపధరానఘ।

పంచామృతైశ్చవిధివ త్స్నాపయామిదయానిధే॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః

– పంచామృత స్నానం సమర్పయామి.

పాలు:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో పాలను చల్లవలెను)

ఓం ఆప్యాయస్వ సమేతుతే

విశ్వత స్సోమ వృష్ణియం భవావాజస్య సంగధే

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః – క్షీరేణ స్నపయామి.

పెరుగు:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో పెరుగును చల్లవలెను)

ఓం దధిక్రావుణ్ణో అకారిషం జిష్ణో రశ్వస్య వాజినః

సురభినో ముఖాకరత్ ప్రణ ఆయూగ్ంషి తారిషత్

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః

– దధ్నాన్ స్నపయామి.

నెయ్యి: (ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో నెయ్యిని చల్లవలెను)

ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునా
త్వచ్ఛి ద్రేణ పవిత్రేణ వసోసూర్యస్య రశ్మిభిః
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః – ఆజ్యేన సమర్పయామి.

తేనె: (ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో తేనెను చల్లవలెను)

ఓం మధు వాతా ఋతాయతే మధు క్షరంతి సింధవః
మాధ్వీర్నః సంత్వోషదీః, మధునక్తముతోషసి
మధుమత్పార్థివగ్ం రజః మధుద్యౌరస్తు నః పితా
మధుమాన్నో వనస్పతిర్మధుమాగ్ం అస్తు సూర్యః
మాధ్వీర్గావో భవంతు నః
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
– మధునాన్ సమర్పయామి.

పంచదార: (ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పంచదారను చల్లవలెను)

ఓం స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే
స్వాదురింద్రాయ సుహవీతునామ్నే,
స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే
బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
– శర్కరేణ సమర్పయామి.

శుద్ధోదకస్నానం:(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై పూవుతో నీటిని చల్లవలెను)

ఆపో హిష్ఠామయో భువ స్తాన ఊర్జే దథాతన, మహేరణాయ చక్షసే యోవశ్శివతమోరస స్తస్యభాజయతేహనః, ఉశతీరివ మాతరః తస్మా అరంగమామవో యస్యక్షయాయ జిన్వథ, అపో జనయథాచనః॥

శ్లో॥ గంగేచయమునేచైవ గోదావరిసరస్వతీ।
నర్మదేసింధుకావేరీ జలేస్మిన్ సన్నిధింకురు।
జలంప్రకల్పయేత్తీర్థం సర్వపాపప్రముక్తయే॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
– శుద్ధోదక స్నానం సమర్పయామి.

వస్త్రం: (ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై వస్త్రాలను ఉంచవలెను)

ఋక్: సప్తాస్యాస న్పరిధయః, త్రిస్సప్త సమిధః కృతాః।
దేవా యద్యజ్ఞం తన్వానాః అబధ్న న్పురుషం పశుమ్॥

శ్లో॥ అభివస్త్రా సువసనా న్యర్షాభిధేనూ స్సుదుఘాః పూయమానాః
అభిచంద్రా భర్త వేనో హిరణ్యా భ్యశ్వాన్ రథినో దేవసోమ॥

శ్లో॥ శ్రీధరాయనమస్తుభ్యం విష్ణవే పరమాత్మనే।
పీతాంబరం ప్రదాస్యామి హ్యనంతాయ నమోస్తుతే॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః – వస్త్రం సమర్పయామి.

(గంధం, కుంకుమలతో తడిపి తయారు చేసిన వస్త్రాలు సమర్పించాలి).

(వస్త్రార్థం అక్షతాన్ / పుష్పాన్ సమర్పయామి)

యజ్ఞోపవీతం:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై యజ్ఞోపవీతమును ఉంచవలెను)

ఋక్: తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ పురుషం జాత మగ్రతః।
తేన దేవా అయజన్త సాధ్యా ఋషయశ్చయే॥

శ్లో॥ బ్రహ్మవిష్ణుమహేశానాం నిర్మితం బ్రహ్మసూత్రకం,
గృహాణ భగవన్ విష్ణో సర్వేష్టఫలదో భవ.

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః

– యజ్ఞోపవీతం సమర్పయామి.

(యజ్ఞోపవీతార్థం అక్షతాన్ / పుష్పాణి సమర్పయామి)

ఉపవీతం:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై ఉపవీతమును ఉంచవలెను)

శ్లో॥ నారాయణ నమస్తేస్తు త్రాహిమాం భవసాగరాత్।
బ్రహ్మసూత్రంచోత్తరీయం గృహాణ పురుషోత్తమ॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః

– ఉపవీతం సమర్పయామి.

(ఉపవీతార్థం అక్షతాన్ / పుష్పాణి సమర్పయామి)

గంధం:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై గంధమును ఉంచవలెను)

ఋక్: తస్మాద్యజ్ఞాత్ సర్వహుతః సంభృతం పృషదాజ్యమ్।
పశూంగ్‌స్తాగ్‌ంశ్చక్రే వాయవ్యాన్ ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే॥

శ్లో॥ గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్।
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మి హోపహ్వయేశ్రియమ్॥

శ్లో॥ శ్రీగంధంచందనోన్మిశ్రం కుంకుమాదిభిరన్వితం।
విలేపనం సురశ్రేష్ఠ పీత్యర్థం ప్రతిగృహ్యతాం॥
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః - గంధాన్ సమర్పయామి.

అక్షతాః: (ఈ క్రింది మంత్రమును చెప్పి దేవునిపై అక్షతలు చల్లవలెను)

ఋక్: ఆయనేతే పరాయణే దూర్వారోహంతు పుష్పిణీః।
హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే॥
శ్లో॥ శాలీయన్ తండులాన్ రమ్యాన్ మయాదత్తాన్ శుభావహాన్।
అచ్యుతానంతగోవింద హ్యక్షతాన్ స్వీకురుప్రభో॥
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
- అక్షతాన్ సమర్పయామి.

ఆభరణం:

ఋక్: తస్మా ద్యజ్ఞాత్ సర్వహుతః ఋచః సామాని జజ్ఞిరే।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ యజుస్తస్మా దజాయత॥
శ్లో॥ హిరణ్య హార కేయూర గ్రైవేయ మణికంకణైః,
సుహారం భూషణైర్యుక్తం గృహాణ పురుషోత్తమ.
ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః
- ఆభరణం సమర్పయామి.
(ఆభరణార్థం అక్షతాన్/పుష్పాణ్ సమర్పయామి)

చామరం:

శీతవాయు ప్రదే చైవ దేహేచ సుఖదే పరే।
కమలే గృహ్యతాం చే మే వ్యజన శ్వేత చామరే॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః

– వ్యజన శ్వేతచామరాభ్యాం వీచయామి.

పుష్పం: (ఈ క్రింది మంత్రములను చెపుతూ దేవుని పుష్పములతో పూజచేయవలెను)

ఋక్: తస్మా దశ్వా ఆజాయన్త యే కే చోభయాదతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్ తస్మా జ్ఞాతా అజావయః॥

శ్లో॥ కరవీరైర్జాతికుసుమై శ్చంపకైర్వకులై శ్శుభైః।
శతపత్రైశ్చ కల్హారై రర్చయేత్పురుషోత్తమం॥

అదౌ దేవకిదేవి గర్భజననం గోపీగృహేవర్ధనం
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణమ్।
కంసచ్ఛేదన కౌరవాది హననం కుంతి సుతాపాలనం
హ్యేతద్భాగవతం పురాణకథితం శ్రీకృష్ణ లీలామృతమ్॥

ఓం శ్రీ అనంతపద్మనాభస్వామినే నమః

– పుష్పాణిం పూజయామి.

అథాంగపూజా

ఓం అనంతాయ నమః – పాదౌ పూజయామి.
ఓం శేషాయ నమః – గుల్ఫౌ పూజయామి
ఓం కాలాత్మనే నమః – జంఘే పూజయామి.
ఓం విశ్వరూపాయ నమః – జానునీ పూజయామి.
ఓం జగన్నాథాయ నమః – గుహ్యం పూజయామి.
ఓం పద్మనాభాయ నమః – నాభిం పూజయామి.

ఓం సర్వాత్మనే నమః - కుక్షిం పూజయామి.
ఓం శ్రీవత్సవక్షసే నమః - వక్షస్థలం పూజయామి.
ఓం చక్రహస్తాయ నమః - హస్తాన్ పూజయామి.
ఓం అజానుబాహవే నమః - బాహూన్ పూజయామి.
ఓం శ్రీకంఠాయ నమః - కంఠం పూజయామి.
ఓం చంద్రముఖాయ నమః - ముఖం పూజయామి.
ఓం వాచస్పతయే నమః - వక్త్రం పూజయామి.
ఓం కేశవాయ నమః - నాసికాం పూజయామి.
ఓం నారాయణాయ నమః - నేత్రే పూజయామి.
ఓం గోవిందాయ నమః - శ్రోత్రే పూజయామి.
ఓం అనంతపద్మనాభాయ నమః - శిరః పూజయామి.
ఓం విష్ణవే నమః - సర్వాంగాని పూజయామి.

- - -

అథ శ్రీ అనంతపద్మనాభస్వామి అష్టోత్తర శతనామ పూజా

ఓం అనంతాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం శేషాయ నమః
ఓం సప్తఫణాన్వితాయ నమః
ఓం తల్పాత్మకాయ నమః
ఓం పద్మకరాయ నమః

ఓం పింగప్రసన్నలోచనాయ నమః

ఓం గదాధరాయ నమః

ఓం చతుర్బాహవే నమః

ఓం శంఖచక్రధరాయ నమః 10

ఓం అవ్యయాయ నమః

ఓం నవామ్రపల్లవాభాసాయ నమః

ఓం బ్రహ్మసూత్రవిరాజితాయ నమః

ఓం శిలాసుపూజితాయ నమః

ఓం దేవాయ నమః

ఓం కౌండిన్యవ్రతతోషితాయ నమః

ఓం నభస్యశుక్ల చతుర్దశీ పూజ్యాయ నమః

ఓం ఫణేశ్వరాయ నమః

ఓం సంఘర్షణాయ నమః

ఓం చిత్ స్వరూపాయ నమః 20

ఓం సూత్రగ్రంధి సుసంస్తితాయ నమః

ఓం కౌండిన్యవరదాయ నమః

ఓం పృథ్వీధారిణీ నమః

ఓం పాతాళనాయకాయ నమః

ఓం సహస్రాక్షాయ నమః

ఓం అఖిలాధరాయ నమః

ఓం సర్వయోగికృపాకరాయ నమః

ఓం సహస్రపద్మసంపూజ్యాయ నమః

ఓం కేతకీ కుసుమప్రియాయ నమః

ఓం సహస్రబాహవే నమః 30

ఓం సహస్రశిరసే నమః

ఓం శ్రితజనప్రియాయ నమః

ఓం భక్తదుఃఖహరాయ నమః

ఓం శ్రీమతే నమః

ఓం భవసాగరతారకాయ నమః

ఓం యమునాతీరసదృష్టాయ నమః

ఓం సర్వనాగేంద్రవందితాయ నమః

ఓం యమునారాధ్యపాదాబ్దాయ నమః

ఓం యుధిష్ఠిరసుపూజితాయ నమః

ఓం ధ్యేయాయ నమః 40

ఓం విష్ణుపర్యంకాయ నమః

ఓం చక్షుశ్రవణవల్లభాయ నమః

ఓం సర్వకామప్రదాయ నమః

ఓం సేవ్యాయ నమః

ఓం భీమసేనామృతప్రదాయ నమః

ఓం సురాసురేంద్రసంపూజ్యాయ నమః

ఓం ఫణామణి విభూషితాయ నమః

ఓం సత్యమూర్తయే నమః

ఓం శుక్లతనవే నమః

ఓం నీలవాససే నమః 50

ఓం జగత్గురవే నమః

ఓం అవ్యక్తపాదాయ నమః

ఓం బ్రహ్మణ్యాయ నమః

ఓం సుబ్రహ్మణ్యనివాసభువే నమః

ఓం అనంతభోగశయనాయ నమః

ఓం దివాకరమునీడతాయ నమః

ఓం మధుకవృక్షసంస్తానాయ నమః

ఓం దివాకరవరప్రదాయ నమః

ఓం దక్షహస్తసదాపూజ్యాయ నమః

ఓం శివలింగనివష్టధియే నమః 60

ఓం త్రిప్రతీహారసంధృశ్యాయ నమః

ఓం ముఖదాపిపదాంబుజాయ నమః

ఓం నృసింహక్షేత్రనిలయాయ నమః

ఓం దుర్గాసమన్వితాయ నమః

ఓం మత్స్యతీర్థవిహారిణే నమః

ఓం ధర్మాధర్మాదిరూపవతే నమః

ఓం మహారోగాయుధాయ నమః
ఓం వార్ధితీరస్థాయ నమః
ఓం కరుణానిధయే నమః
ఓం తామ్రపర్ణీపార్శ్వవర్తినే నమః 70
ఓం ధర్మపరాయణాయ నమః
ఓం మహాకావ్యప్రణేత్రే నమః
ఓం నాగలోకేశ్వరాయ నమః
ఓం స్వభువే నమః
ఓం రత్నసింహాసనాసీనాయ నమః
ఓం స్ఫురన్మకరకుండలాయ నమః
ఓం సహస్రాదిత్యసంకాశాయ నమః
ఓం పురాణపురుషాయ నమః
ఓం జ్వలత్‌రత్నకిరీటాఢ్యాయ నమః
ఓం సర్వాభరణభూషితాయ నమః 80
ఓం నాగకన్యాప్రద్ధతప్రాంతాయ నమః
ఓం దిక్పాలకపరిపూజితాయ నమః
ఓం గంధర్వగానసంతుష్టాయ నమః
ఓం యోగశాస్త్రప్రవర్తకాయ నమః
ఓం దేవవైణికసంపూజ్యాయ నమః
ఓం వైకుంఠాయ నమః

ఓం సర్వతోముఖాయ నమః
ఓం రత్నాంగదలపద్మాహావే నమః
ఓం బలభద్రాయ నమః
ఓం ప్రలంబఘ్నే నమః 90
ఓం కాంతీకర్షణాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం రేవతీప్రియాయ నమః
ఓం నిరాధారాయ నమః
ఓం కపిలాయ నమః
ఓం కామపాలాయ నమః
ఓం అచ్యుతాగ్రజాయ నమః
ఓం అవ్యగ్రాయ నమః
ఓం బలదేవాయ నమః
ఓం మహాబలాయ నమః 100
ఓం అజాయ నమః
ఓం వాతాశనాధీశాయ నమః
ఓం మహాతేజసే నమః
ఓం నిరంజనాయ నమః
ఓం సర్వలోకప్రతాపనాయ నమః
ఓం సజ్వాలప్రళయాగ్నిముఖే నమః

ఓం సర్వలోకైకసంమార్త్రే నమః
ఓం సర్వేష్టార్థప్రదాయకాయ నమః 108

శ్రీమదనంత పద్మనాభస్వామి అష్టోత్తర శతనామస్తోత్రం సంపూర్ణమ్

ఓం శ్రీమదనంత పద్మనాభస్వామినే నమః

– నానావిధపరిమళపుష్పాణి పూజయామి.

దోరపూజ:

ఓం కృష్ణాయ నమః – ప్రథమ గ్రంథిం పూజయామి
ఓం విష్ణవే నమః – ద్వితీయ గ్రంథిం పూజయామి
ఓం జిష్ణవే నమః – తృతీయ గ్రంథిం పూజయామి
ఓం కాలాయ నమః – చతుర్థ గ్రంథిం పూజయామి
ఓం బ్రహ్మణే నమః – పంచమ గ్రంథిం పూజయామి
ఓం భాస్కరాయ నమః – షష్టమ గ్రంథిం పూజాయమి
ఓం శేషాయ నమః – సప్తమ గ్రంథిం పూజయామి
ఓం సోమాయ నమః – అష్టమ గ్రంథిం పూజయామి
ఓం ఈశ్వరాయ నమః – నవమ గ్రంథిం పూజయామి
ఓం విశ్వాత్మనే నమః – దశమ గ్రంథిం పూజయామి
ఓం మహాకాలాయ నమః – ఏకాదశ గ్రంథిం పూజయామి
ఓం సృష్టిస్థిత్యంతకారిణే నమః – ద్వాదశ గ్రంథిం పూజయామి
ఓం అచ్యుతాయ నమః – త్రయోదశ గ్రంథిం పూజయామి
ఓం అనంతపద్మనాభాయ నమః–చతుర్ధశ గ్రంథిం పూజయామి

ధూపమ్:

ఋక్: యత్పురుషం వ్యదధుః కతిధా వ్యకల్పయన్।
ముఖం కిమస్య కౌబాహూ కావూరూ పాదావుచ్యేతే॥

శ్లో॥ దశాంగం గుగ్గులూపేతం సుగంధం సుమనోహరం,
ధూపం గృహాణ దేవేశ సర్వదేవనమస్కృత

ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
– ధూపమాఘ్రాపయామి.

దీపమ్:

ఋక్: బ్రాహ్మణో౽స్య ముఖమాసీత్ బాహూ రాజన్యః కృతః।
ఊరూ తదస్య యద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

శ్లో॥ సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్।
దీపం గృహాణ దేవేశ త్రైలోక్య తిమిరాపహమ్॥

శ్లో॥ ఘృతాక్తవర్తిసంయుక్తం వహ్నినా యోజితంప్రియం
గృహాణమంగళందీపం లక్ష్మీనాథా నమోస్తుతే॥
భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే।
త్రాహి మాం నరకాత్(ద్) ఘోరా(ద్)
దివ్యజ్యోతి ర్నమో౽స్తుతే॥

ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః – దీపం దర్శయామి.

ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
– ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

Kiron Type Institute

నైవేద్యమ్:

ఋక్: చంద్రమా మనసో జాతః చక్షోః సూర్యో అజాయత।
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయు రజాయత॥

శ్లో॥ సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్।
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్॥

శ్లో॥ సౌవర్ణస్థాలిమధ్యే మణిగణఖచితే గోఘృతాక్తాన్ సుపక్వాన్
భక్ష్యాన్ భోజ్యాంశ్చ లేహ్యానపరిమితరసాన్ చోష్యమన్నం నిధాయ,
నానాశాకైరుపేతం దధిమధు సగుడక్షీరపానీయయుక్తం
తాంబూలం చాపి విష్ణోః ప్రతిదివసమహం మానసే కల్పయామి.

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్

(అనుచు నైవేద్య పదార్థములపై అరచేతి నుండి నీరు పడునట్లు చిలుకరించవలెను)

సత్యంత్వర్తేన పరిషించామి (అనుచు నైవేద్య పదార్థముల పాత్రల చుట్టును నీరు పడునట్లు త్రిప్పవలెను) (రాత్రిపూట ఈ మంత్రము – ఋతం త్వా సత్యేన పరిషించామి అని చెప్పవలెను) అమృతమస్తు అమృతోపస్తరణమసి

రాజాన్నం సూప సంయుక్తం శాకచోష్య సమన్వితం।
ఘృతభక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

– (యధాభాగం గుడం, కదలీఫలం, నారికేళం)
షడ్రసోపేత నైవేద్యం సమర్పయామి.

(కుడిచేతితో స్వామికి ఆపోశనము వేసినట్లు భావించి ఆయనకు చూపిస్తూ అ నీరు పళ్ళెములో వదలవలెను) ఓం ప్రాణాయ స్వాహా – ఓం అపానాయ స్వాహా – ఓం వ్యానాయ స్వాహా – ఓం ఉదానాయ స్వాహా – ఓం సమానాయ స్వాహా – ఓం బ్రహ్మణే స్వాహా।

(కుడిచేతితో స్వామికి చూపాలి)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

(భోజనము నడుమ నీరు ఇచ్చినట్లు–నీళ్ళు విడిచి పెట్టాలి)

అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి.

(నీరు స్వామికి చూపి పళ్ళెములో విడువ వలెను)

హస్తౌ ప్రక్షాళయామి (చేతులు కడుగుట) – పాదౌ ప్రక్షాళయామి (కాళ్లు కడుగుట) – శుద్ధ ఆచమనీయం సమర్పయామి

(పళ్లెములో నీళ్ళు విడిచి పెట్టాలి)

తాంబూలం: (ఈ క్రింది మంత్రమును చెప్పి దేవునివద్ద తాంబూలమును ఉంచవలెను)

ఋక్: నాభ్యా ఆసీ దంతరిక్షమ్ శీర్ష్ణో ద్యౌః స్సమవర్తత।
పద్భ్యాం భూమిర్దిశః శ్శ్రోత్రాత్ తథా లోకాగ్ంం అకల్పయన్॥

శ్లో॥ పూగీఫలైః సకర్పూరం నాగవల్లీ దళైర్యుతమ్।
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥

ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

– తాంబూలం సమర్పయామి.

నీరాజనం :

ఋక్: వేదాహ మేతం పురుషం మహాన్తమ్ ఆదిత్య వర్ణం తమసస్తు పారే। సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామానికృత్వా ఽ భివదన్ యదాస్తే॥

శ్లో॥ నీరాజనం గృహాణేదం పంచవర్తి సమన్వితం,
తేజోరాశిమయం దత్తం గృహాణ త్వం సురేశ్వర.
సమ్రాజం చ విరాజం చ అభిశ్రీర్యాచనో గృహే।
లక్ష్మీ రాష్ట్రస్యయా ముఖేతయా మాసగ్ంసృజామసి॥

సంతత శ్రీరస్తు, సర్వమంగళాని భవంతు, నిత్య శ్రీరస్తు, నిత్యమంగళాని భవంతు. – ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః – – కర్పూర ఆనంద నీరాజనం సమర్పయామి.

మంత్రపుష్పం:

ఋక్: ధాతా పురస్తాద్య ముదాజహార శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః తమేవం విద్వా నమృత ఇహ భవతి నా ఽ న్యః పన్థా అయనాయ విద్యతే॥

ఓం సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్। విశ్వం నారాయణం దేవమ్ అక్షరం పరమం పదమ్॥ విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్। విశ్వ మేవేదం పురుషస్తద్విశ్వ ముపజీవతి॥ పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్। నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం

పరాయణమ్॥ నారాయణ పరోజ్యోతి ర్మాత్మా నారాయణః పరః
। నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః।
నారాయణపరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః॥ యచ్చ కించి
జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా। అన్తర్బహిశ్చ తత్సర్వం
వ్యాప్య నారాయణః స్థితః॥ అనన్తమవ్యయం కవిగ్ం
సముద్రేఽతం విశ్వ శంభువమ్। పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం
చాప్యధోముఖమ్॥ అధో నిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యా ముపరి తిష్ఠతి।
జ్వాలమాలాకులం భాతి విశ్వస్యాఽయతనం మహత్॥ సన్తతగ్ం
శిలాభిస్తు లంబత్యా కోశసన్నిభమ్। తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం
తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితమ్॥ తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి
ర్విశ్వతోముఖః। సోఽగ్రభుగ్విభజన్ తిష్ఠ న్నాహార మజరః కవిః
। తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయ స్తస్య సంతతాః॥ సన్తాపయతి
స్వం దేహ మాపాదతల మస్తకః। తస్య మధ్యే వహ్ని శిఖా
అణీయోర్ధ్వా వ్యవస్థితః॥ నీలతో యదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ
భాస్వరా। నీవారశూకవత్తన్వీ పీతాభా స్వత్యణూపమా॥ తస్యా
శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః। స బ్రహ్మ స శివ స్స
హరి స్సేన్ద్ర స్సోఽక్షరః పరమస్స్వరాట్॥ రాజాధిరాజాయ
ప్రసహ్యసాహినే। నమో వయం వైశ్రవణాయ కుర్మహే। స మే
కామా న్కామ కామాయ మహ్యమ్। కామేశ్వరో వైశ్రవణో దదాతు।
కుబేరాయ వైశ్రవణాయ మహారాజాయ నమః॥ ఓం తద్బ్రహ్మ।
ఓం తద్వాయుః। ఓం తదాత్మా। ఓం తత్సత్యం। ఓం తత్సర్వం।

ఓం తత్పురోర్నమః। అన్తశ్చరితి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు। త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వమింద్రస్త్వగ్ం రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజాపతిః। త్వం తదాప ఆపో జ్యోతీ రసో ఽ మృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥ తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః దివీవిచక్షురాతతం। తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమింధతే విష్ణోర్యత్పరమం పదమ్॥ నారాయణాయ విద్మహే వాసుదేవాయ దీమహి, తన్నో విష్ణుః ప్రచోదయాత్॥ మహాదేవ్యై చ విద్మహే। విష్ణుపత్న్యై చ ధీమహి। తన్నో లక్ష్మీః ప్రచోదయాత్॥ – ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

– సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారం -

శ్లో॥ యాని కానిచ పాపాని జన్మాంతరకృతాని చ,
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే,
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః,
త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల,
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ,
తస్మా త్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దన,
ప్రదక్షిణం కరిష్యామి సర్వభ్రమనివారణం।
సంసారసాగరాన్మాం త్వముద్ధరస్వ మహాప్రభో॥

ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

– ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి,

నమస్కారం:

నమస్తే దేవ దేవేశ నమస్తే ధరణీధర।
నమస్తే సర్వనాగేంద్ర నమస్తే పురుషోత్తమ॥
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

– నమస్కారాన్ సమర్పయామి

దోరగ్రహణం:

దారిద్ర్యనాశనార్థాయ పుత్రపౌత్ర ప్రవృద్ధయే।
అనంతాఖ్య మిదం సూత్రం ధారయామ్యహ ముత్తమం॥
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

– దోరగ్రహణం కరిష్యామి.

దోరనమస్కారం:

అనంత సంసారమహాసముద్రమగ్నం
మమభ్యుద్ధర వాసుదేవా।
అనంతరూపిన్ వినియోజయస్వ
హ్యనంతసూత్రాయ నమోనమస్తే॥
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

– దోర నమస్కారం సమర్పయామి

దోర బంధనం:

సంసార గాహ్వరగుహాసు సుఖం విహర్తుం
వాంఛంతి యే కురు కులోద్భవ శుద్ధసత్వాః।

సంపూజ్యచ త్రిభువనేశ మనంతరూపం
బధ్నంతి దక్షిణ కరే వరదోరకం తే॥
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
- దోరబంధనం కరిష్యామి.
(అని స్వామిని స్మరించి తోరమును దక్షిణ హస్తమున (కుడిచేతికి) కట్టుకొనవలెను)

జీర్ణదోర విసర్జనం:

అనన్తానంత దేవేశ హ్యనంత ఫలదాయక।
సూత్రగ్రంథిషు సంస్థాయ విశ్వరూపాయతే నమః
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
- జీర్ణదోర విసర్జనం కృత్వా.
(అని పాతదైన తోరమును విప్పుతూ పై శ్లోకమును చదువు కొనవలెను.)

ఉపాయనదానశ్లోకః:

అనంతః ప్రతిగృహ్ణాతి హ్యనంతోవై దదాతిచ।
అనంతస్తారకోభ్యాభ్యా మనంతాయ నమోనమః

ప్రార్థన:

శ్లో॥ అమోఘం పుండరీకాక్షం నృసింహం దైత్యసూదనం,
హృషీకేశం జగన్నాథం వాగీశం వరదాయకమ్,
సగుణంచగుణాతీతం గోవిందం గరుడధ్వజం,
జనార్ధనం జనానందం జానకీ వల్లభం హరిం,
ప్రణమామి సదా భక్త్యా నారాయణమజం పరం,
దుర్గమే విషమే ఘోరే శత్రుణా పరిపీడితే.

విస్తారయతు సర్వేషు తథానిష్టభయేషు చ,
నామాన్యేతాని సంకీర్త్య ఫలమీప్సితమాప్నుయాత్,
సత్యనారాయణం దేవం వందేహం కామదం ప్రభుం,
లీలయా వితతం విశ్వం యేన తస్మై నమోనమః
మాతర్నమామి! కమలే! కమలాయతాక్షి!
శ్రీవిష్ణుహృత్ కమలవాసిని! విశ్వమాతః!
క్షీరోదజే కమల కోమల గర్భగౌరి!
లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
- ప్రార్థనా నమస్కారాం సమర్పయామి.

పునరర్ఘ్యం

అర్ఘ్యం గృహాణి హేరంబి సర్వభద్ర ప్రదాయక ।
గన్ధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశన ॥
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
- పునరర్ఘ్యం సమర్పయామి.

ఫలం:

శ్లో॥ ఇదం ఫలం మయా దేవ స్థాపితం పురతస్తవ,
తేన మే సఫలా వాప్తి ర్భవే జ్జన్మని జన్మని.
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
-సర్వం పరమేశ్వరార్పణమస్తు.

పునఃపూజ: (ఈ క్రింది మంత్రమును చెపుతూ అక్షతలు దేవునిపై ఉంచవలెను)

శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః - పునః పూజాంచ కరిష్యే। ఛత్రమాచ్ఛాదయామి, చామరేణ వీజయామి, దర్పణం దర్శయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, ఆందోళికం నారోహయామి, అశ్వానారోహయామి, గజానారోహయామి, సమస్త రాజోపచార, దేవోపచార, శక్త్యుపచార, భక్త్యుపచార, మంత్రోపచార, సర్వోపచార పూజాం సమర్పయామి.

పూజాసమర్పణమ్:(ఈ క్రింది మంత్రములను చదువుతూ నమస్కారము చేయవలెను)

యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వన్దే తమచ్యుతమ్॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే॥

సాష్టాంగ నమస్కారం:

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా
పదాభ్యాం కరాభ్యాం కర్ణాంభ్యాం ప్రణామోష్టాంగ ముచ్యతే

(అని చదువుతూ సాష్టాంగ నమస్కారం చెయ్యాలి)

(సాష్టాంగ నమస్కారం చేసిన తర్వాత

(ఉద్ధరిణితో నీటిని స్వామికి చూపిస్తూ ఈ క్రింది మంత్రమును చదివి ఆ తీర్థమును తీసుకొనవలెను)

తీర్థ స్వీకరణ:

(ఉద్ధరిణితో నీటిని స్వామికి చూపిస్తూ ఈ క్రింది మంత్రమును చదివి ఆ తీర్థమును తీసుకొనవలెను)

"అకాల మృత్యుహరణం సర్వ వ్యాధి నివారణం
సమస్తపాపక్షయకరం శ్రీమదనంత పద్మనాభ స్వామి
పాదోదకం పావనం శుభమ్"

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవుని వద్దగల అక్షతలు, పుష్పములు
శిరస్సున ధరించ వలెను)

అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయా చ భగవాన్
సర్వాత్మకః – ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః
సుప్రీతస్సుప్రసన్నో వరదో భవతు।
సమస్త సన్మంగళాని భవంతుః.
సహస్ర పరమాదేవి శతమూలా శతాంకురా
సర్వగ్ం హరతుమే పాపం దూరాద్దుస్వప్న నాశనీ.
ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామి ప్రసాదం శిరసాగృహ్ణామి.

– – –

అనంత వ్రత కథ

సూతపౌరాణికుండు శౌనకాది మహర్షులం గాంచి యిట్లనియె. ఓమునిశ్రేష్ఠులారా! లోకంబున మనుజుండు దరిద్రంబుచే బీడింపంబడుచుండెనేని అట్టి దారిద్ర్యంబును దొలంగ జేయునట్టి యొక వ్రతశ్రేష్ఠంబు గలదు, దానింజెప్పెద వినుండు. పూర్వము పాండురాజుపుత్రుడైన ధర్మరాజు తమ్ములతోడ యరణ్యమున వాసముజేయుచు మిగుల కష్టంబుల ననుభవించి యొకనాడు కృష్ణమూర్తింగాంచి మహాత్మా! నేను తమ్ముల తోడ యనేక దినంబులుగా యరణ్యవాసము జేయుచు మిగుల వ్యసనంబు నొంది యున్నవాడను. ఇట్టి వ్యసన సాగరంబు నందుండి కడతేరు నట్టి యుపాయంబును జెప్పవలయునని ప్రార్థించిన శ్రీకృష్ణమూర్తి యిట్లనియె.

ఓ ధర్మరాజా! పురుషులకును, స్త్రీలకును సకల పాపంబులంబోగొట్టి సకల కార్యంబుల సమకూర్చునట్టి యనంత వ్రతంబను నొక వ్రతోత్తంబుగలదు. మఱియు నాయనంత వ్రతంబును భాద్రపద శుక్ల చతుర్దశినా డొనర్పవలయును. అట్లు గావించిన కీర్తియును శుభంబును పుత్రలాభంబును గలుగునని వచియించిన ధర్మరా జిట్లనియె. ఓ రుక్మిణీ ప్రాణవల్లభా! ఆ అనంతుండను దైవంబెవరు. అతండాదిశేషుడా! లేక తక్షకుడా! లేక సృష్టికర్తయయిన బ్రహ్మనా! లేక పరమాత్మస్వరూపుడా యని యడిగిన, కృష్ణమూర్తి యిట్లనియె.

ఓ పాండుపుత్రా! అనంతుం డనువాడు నేనేను. మఱియెవ్వరుం గాదు. సూర్యగమనంబుచే కళాకాష్ఠ ముహూర్తము లనియు, పగలు రాత్రియనియు, యుగ సంవత్సర ఋతు మాస కల్పము లనియు, నీ సంజ్ఞలుగ నొప్పుచున్న కాలం బెద్దిగలదో అదియే నాస్వరూపము. నేనే కాలస్వరూపుడను. అనంతుండనుపేరుచే భూభారము తగ్గించుట కొరకును, రాక్షస సంహారము కొరకును, వసుదేవుని గృహంబున జన్మించితిని. నన్ను కృష్ణునిగాను, జిష్ణునిగాను, హరి హర బ్రహ్మలగాను, సర్వ వ్యాపక పరమేశ్వర స్వరూపునిగాను, సృష్టి స్థితి లయ కారణభూతునిగాను, అనంత పద్మనాభునిగాను, మత్స్య కూర్మాద్యవ తారస్వరూపునిగాను నెఱుంగుము. ఏనా హృదయ మందు పదునలుగు రింద్రులును, అష్ట వసువులును, ఏకాదశ రుద్రులును, ద్వాదశాదిత్యులును, సప్త ఋషులును, సరిదద్రి ద్రుమంబులును, భూర్భువస్స్వర్లోకాదులు నున్నవో అట్టి నా స్వరూపంబును నీకెఱింగించితిననిన ధర్మరాజు కృష్ణమూర్తింగాంచి ఓ జగన్నాథా! నీవు వచించిన అనంతవ్రతం బెట్లాచరింప వలయును, ఆవ్రతంబాచరించిన నేమి ఫలంబుగలుగు, యేయేదానములం జేయ వలయును, యేదైవంబును బూజింప వలయు, పూర్వం బెవరీవ్రతం బాచరించి సుఖంబుజెందిరి యనియడిగిన కృష్ణమూర్తి యిట్లనియె.

ఓ ధర్మరాజా! చెప్పెదవినుము. కృతయుగంబున వశిష్ఠగోత్రోద్భవుండును, వేదశాస్త్రార్థసంపన్నుండును నగు సుమంతుండను నొక బ్రాహ్మణుండు గలడు. అతనికి భృగుమహర్షి పుత్రికయగు దీక్షాదేవియను భార్యగలదు. ఆ దీక్షాదేవితోడ సుమంతుడను బ్రాహ్మణుండు చిరకాలము గాపురముసేయ దీక్షాదేవి గర్భంబుదాల్చి సుగుణవతియగు నొక కన్యకంగనెను. ఆబాలికకు శీలయను నామకరణబొనర్చిరి. ఇట్లుండ కొన్ని దినంబులకు దీక్షాదేవి తాపజ్వరంబుచే మృతినొందె. పిదప సుమంతుండు వైదిక కర్మలోప భయంబుచే కర్కశయను నొక కన్యకను వివాహము జేసి కొనెను. ఆ కర్కశ మిగుల కఠినచిత్తురాలుగను, గయ్యాళిగను, కలహ కారిణిగను నుండెను.

ఇట్లుండ ప్రథమ భార్యయగు దీక్షాదేవి పుత్రికయైన శీల తండ్రి గృహంబుననే పెరుగుచు గోడల యందును గడపల యందును చిత్రవర్ణంబులతో దేవతా ప్రతిమలను వ్రాయుచు కూటము మొదలగు స్థలంబులయందు శంఖపద్మాదులవలె ముగ్గులం బెట్టుచు దైవభక్తిగలదై యుండెను. ఇట్లుండగా నాశీలకు వివాహ కాలము సంప్రాప్తంబైన తోడనే సుమంతుండు వివాహము చేయువలయునని ప్రయత్నంబుసేయుచుండ కౌండిన్య మహాముని కొన్ని దినంబులు తపస్సుచేసి పిదప పెండ్లి చేసుకొనవలయు

నేను నిచ్ఛగలిగి దేశ దేశంబులం దిరుగుచు, నీ సుమంతుని గృహంబునకు వచ్చెను. అంత సుమంతుడు కౌండిన్య మహామునిని నర్ఘ్య పాద్యాదులచే బూజించి శుభదినంబున శీలయను తనకూతురిని యిచ్చి వివాహముచేసెను.

ఇట్లు వివాహము జరిగిన పిమ్మట సుమంతుండు అల్లునికి యేదైన బహుమానం బివ్వవలయునని తలంచి తన భార్యయగు కర్కశయొద్దకు బోయి ఓ ప్రియురాలా! మన యల్లునికి యేదైన బహుమానం బియ్యవలయునుగదా, యేమి యివ్వచ్చునని యడుగగానే యా కర్కశ చివుక్కున లేచి లోపలికిం బోయి తలుపు గడియ వేసికొని యిక్కడ యేమియు లేదు పొమ్మనెను. అంత సుమంతుండు మిగుల చింతించి త్రోవబత్యంబునకైన నివ్వక పంపుట యుక్తముగాదని తలంచి పెండ్లికిగాను చేయబడి మిగిలి యుండెడు సత్తుపిండినియిచ్చి యల్లునితోడ గూతురినింబంపెను. అంత కౌండిన్యుండును సదాచార సంపన్నురాలగు భార్యతోడం బండినెక్కుకొని తిన్న తిన్నగ తన యాశ్రమంబునకు బోవుచు మధ్యాహ్న వేళ యైనందున సంధ్యావందనాది క్రియలు సల్పుటకై బండిదిగి తటాకంబునకేగెను.

నాటిదినము అనంతపద్మనాభ చతుర్దశి గావున యచ్చోట నొగ ప్రదేశమునందు అనేకమంది స్త్రీలు యెఱ్ఱని వస్త్రంబులం ధరించుకొని మిగుల భక్తి యుక్తులై వేర్వేరుగా

ననంతపద్మనాభస్వామిని పూజసేయుచుండగా కౌండిన్యుని భార్య యగు శీల యనునది చూచి మెల్లగా ఆ స్త్రీలయొద్దకు బోయి ఓ వనితా మణులారా మీరేదేవుని బూజించు చున్నారు? యీ వ్రతంబు పేరేమి? నాకు సవిస్తరంబుగా నానతీయవలయునని ప్రార్థించిన యప్పతివ్రతులిట్లనిరి. ఓపుణ్యవతీ! చెప్పెదవినుము.

ఇది అనంతవ్రతము. యీ వ్రతంబుగావించిన యనంత ఫలంబు లబ్బును. మఱియు భాద్రపద శుక్ల చతుర్దశినాడు నదీతీరంబునకు బోయి స్నానంబొనర్చి శుభ్రవస్త్రములం గట్టికొని పరిశుద్ధమైన స్థలంబున గోమయంబుచే నలికించి సర్వతో భద్రంబను నెనిమిది దళంబులుగల తామర పుష్పమువంటి మండలమును నిర్మించి యా మండలమునకు చుట్టును పంచవర్ణపు ముగ్గులతోను, తెల్లని బియ్యపుపిండి చేతను నలంకరించి నానావిధ ముగ్గులం బెట్టి ఆ వేదికకు దక్షిణ పార్శ్వంబున నుదకపూరిత కలశంబు నుంచి యా వేదిక నడుమ సర్వవ్యాపకుండైన యనంతపద్మనాభస్వామిని దర్భతో యొనర్చి అందావాహనము జేసి “కృత్వాదర్భమయందేవం శ్వేతద్వీపేస్థితం హరిమ్, సమన్వితం సప్తఫణైః పింగళాక్షం చతుర్భుజం” అను నీ శ్లోకంబుచొప్పున శ్వేతద్వీపవాసిగను, పింగళాక్షుండుగను, సప్తఫణి సహితుండుగను, శంఖచక్రగదాధరుండుగను ధ్యానముజేసి కల్పోక్త ప్రకారంబుగ షోడశోపచారపూజలోనర్చి

ప్రదక్షిణ నమస్కారములం గావించి పదునాలుగు ముళ్ళుగలిగి కుంకుమతో తడిపిన క్రొత్త దోరమును ఆ పద్మనాభస్వామి సమీపమున నుంచి పూజించి అయిద పళ్ళ గోధుమపిండితో యిరువదెనిమిది యత్రిసము(అరిసె/అప్పాలు) లంజేసి నైవేద్యము పెట్టి దోరంబుగట్టుకొని పదునాలుగు యత్రిసములను బ్రాహ్మణునకు వాయనదానముయిచ్చి తక్కిన వాటిని తాను భుజింపవలసినది. మఱియు పూజాద్రవ్యంబులన్నియు పదునాలుగేసిగా నుండ వలయును. పిదప బ్రాహ్మణ సమారాధన మొనర్చి యనంత పద్మనాభస్వామిని ధ్యానింపుచు నుండవలయును ఓ శీలా! యిట్లు వ్రతము పరిసమాప్తి జేసి ప్రతి సంవత్సరమును క్రొత్త దోరముం గట్టికొనుచు పదునాలుగవ సంవత్సరము నందుద్యాపనము చేసిమరల వ్రతము నాచరింపుచుండవలయునని చెప్పిన కౌండిన్య మునిభార్య యగు శీలయునునది తక్షణంబున స్నానంబొనర్చి యా స్త్రీలసాహాయ్యమువలన వ్రతమునాచరించి దోరముగట్టికొని త్రోవ బత్యమునకు తెచ్చిన సత్తుపిండిని బ్రాహ్మణునకు వాయనదానమిచ్చి తానును భుజించి సంతుష్టురాలై భోజనాదులచే సంతుష్టుండైన తన పెనిమిటితోడం బండినియెక్కి ఆశ్రమం బునకుం బోయెను.

అంత శీల ఆనంత వ్రతంబాచరించిన ఆ మాహాత్మ్యంబువలన ఆశ్రమంబెల్ల స్వర్ణమయంబుగాను గృహంబు అష్టైశ్వర్య యుక్తంబుగను నుండుటంగాంచి దంపతు లిరువురు సంతోష భరితాంగరంగులై సుఖంబుగ గాపురంబు జేయుచుండిరి. శీలయును అనంతవ్రతము తప్పక జరుపుచు వచ్చినందున వజ్రవిద్రుమ వైడూర్య గోమేధిక పుష్యరాగ మరకత మాణిక్యాది మణిగణ ఖచిత భూషణ భూషితురాలై యతిథి సత్కారంబులు గావింపుకొనుచుండెను. అట్లుండగ నొక్కనాడు దంపతు లిరువురం గూర్చుండి యుండగ దురాత్ముండగు కౌండిన్యుండు శీల సందిటయుండు దోరముంజూచి ఓ కాంతా! నీవు సందిటియం దొక దోరము గట్టుకొనియున్నావుగదా? అదెందుకొరకు కట్టికొనియున్నావు. నన్ను వశ్యంబు జేసికొనుటకా లేక మరియెవరిని వశ్యంబు జేసికొనుటకు కట్టుకొన్నావని యడిగిన నా శీల యిట్లనియె.

ఓ ప్రాణనాయకా!అనంతపద్మనాభస్వామిని ధరించియున్నాను. ఆ దేవుని యనుగ్రహంబువల్లనే మనకీ ధన ధాన్యాది సంపత్తులు గలిగియున్నవని యథార్థమువచించిన కౌండిన్యుండు మిగుల కోపాక్రాంతుండై కండ్లెర్రజేసి యనంతుం డనగా నేదేవుండని దూషింపుచు నా తోరమును త్రెంచి భగ భగ మండుచుండెడు యగ్నిలో బడవైచెను. అంత శీల హాహాకారంబొనర్చుచు

పరుగెత్తిపోయి ఆ తోరమును తీసికొనివచ్చి పాలలో తడిపి పెట్టెను.

పిదప కొన్ని దినంబులకు కౌండిన్యుం డిట్టి యకృత్యం బొనర్చి నందువలన నతని యైశ్వర్యంబంతయు నశించి గోధనములు దొంగలపాలుగను, గృహము అగ్నిపాలుగను అయ్యెను. మఱియు గృహమునం దెచ్చటెచ్చట పెట్టిన వస్తువులు నచ్చటచ్చటనే నశించెను. మాటలాడండోయిన చోట్లచెల్ల కలహంబు సంభవించెను. యెచ్చటకిం బోయిన నెవరును మాట్లాడరైరి. అంత కౌండిన్యుండు యేమియుం దోచక దారిద్ర్యంబుచే బీడింపంబడుచు వనగహ్వారంబుం బ్రవేశించె. ఇట్లు మహారణ్యముం బ్రవేశించి క్షుద్బాధాపీడితుండై అనంతపద్మనాభస్వామిపై జ్ఞాపకంబుగలిగి అమ్మహా దేవుని నెట్లు జూడంబోవుచున్నానని మనంబున ధ్యానింపుచు బోయి బోయి యొక్క చోట పుష్ప ఫల భరితంబగు గొప్ప మామిడి చెట్టును చూచి ఆ చెట్టుపై యొక పక్షియైనను వాలకుండుటంగాంచి యాశ్చర్యంబునొంది యాచెట్టుతో నిట్లనియె.

ఓవృక్షరాజమా! అనంతుడను నామంబుగల దైవమును చూచితివా యని యడిగిన యా వృక్షము నే నెఱుంగనని చెప్పెను. అంత కౌండిన్యుండు మఱికొంత దూరముపోయి పచ్చిగడ్డిలో నీవల నావల తిరుగుచున్న దూడతోడంగూడిన యొక గోవుం

గాంచి ఓ కామధేనువా! అనంత పద్మనాభస్వామిని జూచితివా అని నుడివిన నే నెఱుంగనని చెప్పెను.

పిదప కౌండిన్యుండు మఱికొంత దవ్వరిగి మోకాలు మట్టు పచ్చికలో నిలుచుండియుండు యొక వృషభమును వీక్షించి యో వృషభరాజా! అనంతపద్మనాభస్వామిని జూచితివా యని యడిగిన అనంతపద్మనాభస్వామి యెవరో నేనెఱుంగనని చెప్పెను. పిమ్మట మఱికొంతదూరము పోగా నొకచో రమ్యంబై మనోహరం బయిన రెండు కొలంకులు తరంగంబులతోడం గూడియును, కమలకల్హార కుముదోత్పలంబులతోడం గూడియును, హంసకారండవ చక్రవాకాదులతోడం గూడియును, ఒక కొలను నుండి జలంబులు మఱియొక కొలనికి పొర్లుచుండుటయును గాంచి, ఓ కమలా కరంబులారా! మీ రంనతపద్మనాభస్వామిని జూచితిరాయని యడిగెను. అందు కా పుష్కరిణులు మే మెఱుంగమని నుడివాన కౌండిన్యుండు మరికొంత దూరంబుబోయి యొకచోట యొక గాడిదెయును యొకయేనుగును నిలుచుండియుండెను. వాటింజూచి మీరు అనంత పద్మనాభస్వామిని జూచితిరా యని యడిగెను. అవి అనంతపద్మనాభస్వామి యెవరో మేమెఱుంగమని జెప్పెను.

అంత కౌండిన్యుండు మిగుల విషాదంబునొంది దుః ఖాక్రాంతుండై మూర్ఛబోయి క్రిందపడెను. అప్పుడు భగవంతునికి

కృపగలిగి వృద్ధ బ్రాహ్మణరూపధరుండై కౌండిన్యునియొద్దకు వచ్చి ఓ విప్రోత్తమా! యిటు రమ్మని కుడిచేయిపట్టి పిలుచుకొని తన గృహంబునకుం బోయెను. అంత అ గృహము నవరత్నమణిగణ ఖచితంబుగను దేవాంగనలతోడం గూడియు నుండుటంగాంచి యాశ్చర్యంబు నొంది నిలుచుండియుండగా సదా గరుడ సేవితుండుగను, శంఖచక్ర ధరుండుగను నుండు తన స్వస్వరూపమును పద్మనాభస్మామి జూపించిన కౌండిన్యుండు సంతోష సాగరమగ్నుండై భగవంతుని నిట్లని స్తుతియించె. "నమోనమస్తే వైకుంఠ శ్రీవత్స శుభాలాంఛన! త్వన్నామ స్మరణాత్పాన మశేషంనఃప్రణశ్యతు। నమోనమస్తే గోవింద నారాయణ జనార్దన" అని యిట్లనేక విధంబుల స్తోత్రముచేసిన అనంతపద్మనాభస్వామి మిగుల సంతుష్టుండై ఓ విప్రోత్తమా! నీవు చేసిన స్తోత్రంబుచే నేను మిగుల సంతసించి నీకు యెల్లప్పటికిని దారిద్ర్యము సంభవించకుండునట్లును అంత్యకాలంబున శాశ్వత విష్ణులోకము గలుగునట్లును వరంబిచ్చితాననిన కౌండిన్యుండు ఆనందాంబుధిం దేలుచు నిట్లనియె.

ఓజగన్నాథా! నేత్రోవలోజూచిన ఆమామిడిచెట్టు వృత్తాంతం బేమి? ఆ ఆవు యెక్కడిది? ఆ వృషభం బెక్కడినుండి వచ్చె? ఆకొలనుల విధంబేమి? ఆగాడిద, యేనుగు బ్రాహ్మణు లెవ్వరని

యడిగిన భగవంతుం డిట్లనియె. ఓబ్రాహ్మణ శ్రేష్ఠుడా! పూర్వ మందొక బ్రాహ్మణుడు సకల విద్యలం జదువుకొని గర్వంబుచే నెవరికిని విద్యచెప్పక బోవుటచే నడవిలో నెవరికిని యుప యోగంబుగాని మామిడిచెట్టుగా జనించెను. తొల్లి యొకండు మహాభాగ్యవంతుండై యుండి తన జీవితకాలంబునం దెన్నడును బ్రాహ్మణుల కన్నప్రదానము చేయనందున పశువుగాబుట్టి గడ్డితిన నోరాడక పచ్చిగడ్డిలో తిరుగుచున్నాడు. మందొక రాజు ధనమదాంధముచే బ్రాహ్మణులకు చవిటిభూమిని దానము చేసినందున ఆరాజు వృషభంబై యడవిలో దిరుగుచున్నాడు. ఆ కొలంకులు రెండును ధర్మబొకటి, యధర్మం బొకటి యని నెఱుంగుము. మానవుండు సర్వదా పరులను దూషింపుచు నుండినందున గాడిదెయై పుట్టి తిరుగుచున్నాడు. పూర్వంమందొక పురుషుడు తన పెద్దలు జేసిన ధర్మమును విక్రయించి స్థితి జేర్చుకొన్నందున నాపురుషుడే యేనుగగా జన్మించెను.

అనంత పద్మనాభుండైన నేనే బ్రాహ్మణ స్వరూపముతో నీకు బ్రత్యక్షంబైతి గావున నీవీయనంత వ్రతమును పదునాలుగు సంవత్సరము లాచరించితివేని నీకు నక్షత్రస్థానంబిచ్చెదనని వచించి భగవంతుండంతర్థానంబునొందె. పిదప కౌండిన్యముని తన గృహంబునకు వచ్చి భార్యతో జరిగిన వృత్తాంతంబునెల్ల జెప్పి పదునాలుగు సంవత్సరములు అనంతవ్రతంబునాచరించి

యిహలోకంబున పుత్ర పౌత్రాదిసంపద లనుభవించి యంత్య కాలంబున నక్షత్రమండలముజేరెను. ఓధర్మరాజా! ఆమహాత్ముండగు కౌండిన్యుండును నక్షత్రమండలమునందు కానంబడుచున్నాడు. మఱియు నగస్త్యమహాముని, యీ వ్రతం బాచరించి లోకంబునం బ్రసిద్ధిజేసె. సగర దిలీప భరత హరిశ్చంద్ర, జనకమహారాజు మొదలగు అనేక రాజు లీవ్రతంబొనర్చి యిహలోకంబున రాజ్యముల ననుభవించి యంత్యంబున స్వర్గముం బొందిరి. కావున నీ వ్రతకథను సాంగంబుగా వినువార లిహలోకంబున అష్టయిశ్వర్యంబుల ననుభవించి పిదప యుత్తమ పదంబునుం బొందుదురు.

ఇది శ్రీమత్త్రిపురసుందరీ కరుణాకటాక్ష వీక్షణజనిత కాశ్యపగోత్ర పవిత్ర బరూరు సీతారామార్యపుత్ర బరూరు త్యాగరాయశాస్త్రి ప్రణీతం బైన భవిష్యోత్తర పురాణంబు నందలి అనంతవ్రతకథ ముగిసెను.

– × – × –

ఉద్వాసన: (ఈ క్రింది మంత్రమును చెపుతూ 3 సార్లు దేవుని కదపవలెను)

శ్లో॥ వికిరిద విలోహిత నమస్తే అస్తు భగవః
యాస్తే సహస్రగ్ం హేతయోన్య మస్మన్నివ పస్తుతాః

ఋక్:యజ్ఞేన యజ్ఞ మయజంతదేవాః తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।

తే హ నాకం మహిమాన స్సచంతే

యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః ॥

శ్లో॥ గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థాన జగదీశ్వర।

భక్తాభీష్ట సమృద్ధ్యర్థం పునరాగమనాయ చ॥

ఓం శ్రీమదనంత పద్మనాభ స్వామినే నమః

యథాస్థానం ప్రవేశయామి –శోభనార్థం పునరాగమనాయ చ॥

ఆచమనం:

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా, ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమఃఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః, ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం హృషికేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః, ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః, ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః, ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్దనాయ నమః, ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః, ఓం శ్రీకృష్ణాయ నమః, ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.

ఓం సహ నావవతు। సహ నౌ భునక్తు।

సహ వీర్యం కరవావహై।

తేజస్వినావధీతమస్తు। మా విద్విషావహై॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే।

పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే॥
ఓం శాంతిః శాంతిః శాంతిః॥
అస్మిన్ గ్రామే,అస్మిన్ దేశే సర్వేజనాః సుఖినో భవంతు।
సమస్త సన్మంగళాని భవంతు.

క్షమా ప్రార్థన

విసర్గ బిందు మాత్రాణి పదపాదాక్షరాణి చ।
న్యూనాని చాతిరిక్తాని క్షమస్వ పరమేశ్వర॥
అపరాధ సహస్రాణి క్రియంతే ఽహర్నిశం మయా।
తాని సర్వాణి మే దేవ క్షమస్వ పురుషోత్తమ॥

మధ్యే, మధ్యే మంత్ర తంత్ర స్వర వర్ణ ధ్యాన నియమ న్యూనాతిరిక్త లోప దోష ప్రాయశ్చిత్తార్థం అచ్యుతానంత గోవింద నామత్రయ మహామంత్ర జపం కరిష్యే ॥

ఓం అచ్యుతాయ నమః ।ఓం అనంతాయ నమః ।ఓం గోవిందాయ నమః।

విష్ణుర్ విష్ణుర్ విష్ణుహుః ।

శ్లో॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేఃస్వభావాత్
కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి॥

// సర్వం శ్రీపరమేశ్వర చరణారవిందార్పణమస్తు //

– – – – – –

శ్రీ విష్ణు అష్టోత్తర శత నామ స్తోత్రమ్

01. వాసుదేవం హృషీకేశం వామనం జలశాయినమ్।
జనార్దనం హరిం కృష్ణం శ్రీవ(ప)క్షం గరుడధ్వజమ్॥
02. వా(వ)రాహం పుండరీకాక్షం నృసింహం నరకాంతకమ్।
అవ్యక్తం శాశ్వతం విష్ణుమనంతమజమవ్యయమ్॥
03. నారాయణం గదాధ్యక్షం గోవిందం కీర్తిభాజనమ్।
గోవర్ధనోద్ధరం దేవం భూధరం భువనేశ్వరమ్॥
04. వేత్తారం యజ్ఞపురుషం యజ్ఞేశం యజ్ఞవాహన(క)మ్।
చక్రపాణిం గదాపాణిం శంఖపాణిం నరోత్తమమ్॥
05. వైకుంఠం దుష్టదమనం భూగర్భం పీతవాససమ్।
త్రివిక్రమం త్రికాలజ్ఞం త్రిమూర్తిం నందికేశ్వరమ్॥
06. రామం రామం హయగ్రీవం భీమం రౌద్రం భవోద్భవమ్।
శ్రీపతిం శ్రీధరం శ్రీశం మంగళం మంగళాయుధమ్॥
07. దామోదరం దమోపేతం కేశవం కేశిసూదనమ్।
వరేణ్యం వరదం విష్ణుమానందం వాసుదేవజమ్॥
08. హిరణ్యరేతసం దీప్తం పురాణం పురుషోత్తమమ్।
సకలం నిష్కలం శుద్ధం నిర్గుణం గుణశాశ్వతమ్॥
09. హిరణ్యతనుసంకాశం సూర్యాయుతసమప్రభమ్।
మేఘశ్యామం చతుర్బాహుం కుశలం కమలేక్షణమ్॥
10. జ్యోతీరూపమరూపం చ స్వరూపం రూపసంస్థితమ్।
సర్వజ్ఞం సర్వరూపస్థం సర్వేశం సర్వతోముఖమ్॥
11. జ్ఞానం కూటస్థమచలం జ్ఞానదం పరమం ప్రభుమ్।
యోగీశం యోగనిష్ణాతం యోగిసంయోగరూపిణమ్॥
12. ఈశ్వరం సర్వభూతానాం వందే భూతమయం ప్రభుమ్।
ఇతి నామశతం దివ్యం వైష్ణవం ఖలు పాపహమ్॥
13. వ్యాసేన కథితం పూర్వం సర్వపాపప్రణాశనమ్।
యః పఠేత్ ప్రాతరుత్థాయ స భవేద్ వైష్ణవో నరః॥
14. సర్వపాపవిశుద్ధాత్మా విష్ణుసాయుజ్యమాప్నుయాత్।
చాంద్రాయణసహస్రాణి కన్యాదానశతాని చ॥
15. గవాం లక్షసహస్రాణి ముక్తిభాగీ భవేన్నరః।
అశ్వమేధాయుతం పుణ్యం ఫలం ప్రాప్నోతి మానవః॥

॥ ఇతి శ్రీవిష్ణుపురాణే శ్రీ విష్ణు అష్టోత్తర శతనామస్తోత్రమ్ ॥



కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute